కాంగ్రెస్ బూటకపు గ్యారెంటీలను నమ్మొద్దు

- అభివృద్ధిని చూసి ఆదరించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- హుజూర్‌నగర్ మండలంలో విస్తృత ప్రచారం

హుజూర్‌నగర్, హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 25 : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలై ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రాజకీయ సన్యాసం తప్పదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పరిధిలోని మాధవరాయినిగూడెం, మండలంలోని కరక్కాయలగూడెం, బూరుగడ్డ, మాచవరం, గోపాలపురం, లక్కవరం, అమరవరం, శ్రీనివాసపురం గ్రామాల్లో శనివారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50ఏండ్లు కాంగ్రెస్‌కు అధికారమిస్తే ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుతం బూటకపు గ్యారెంటీలతో ప్రజల ముందుకొచ్చి ఉద్ధరిస్తామంటున్నారని విమర్శించారు. తొమ్మిదిన్నరేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందన్నారు. తెల్ల రేషన్‌కార్డులు ఉన్న మహిళలందరికీ సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి నెలా రూ.3వేలు గౌరవ భృతి, సన్న బియ్యం అందిస్తామన్నారు. రూ.400కే గ్యాస్, రూ.5లక్షల బీమా కల్పిస్తామని హామీనిచ్చారు. ఆరోగ్య రక్ష ద్వారా వైద్యానికి రూ.15లక్షల సాయం, ఆసరా పింఛన్లు రూ.5016, రైతుబంధు సహాయాన్ని రూ.16వేలకు పెంచుతామన్నారు. తాను గెలిచిన నాలుగేండ్లలో రూ.4వేల కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఢిల్లీలో ఉండే సారు కావాలో.. గల్లీలో ఉండే సైదన్న కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. అమరుడి తల్లి శంకరమ్మ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంచారన్నారు. అభివృద్ధి చేసే వారిని ఆదరించి గెలిపించాలని కోరారు.

ప్రచారానికి హాజరైన జనం

హుజూర్‌నగర్ : బూరుగడ్డ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గ్రామగ్రామాన ఘన స్వాగతం

ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తున్నది. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులిచ్చి స్వాగతం పలుకుతున్నారు. డప్పుచప్పుళ్లు, నృత్యాలతో కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలు తీస్తున్నారు. గ్రామాల్లో చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ సైదిరెడ్డి ప్రసంగాన్ని ఆసక్తి వింటున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి , సర్పంచులు సలీమా రంజాన్, కీతాధనమ్మ, గుజ్జుల సుజాత, పత్తిపాటి రమ్య, సౌజన్య అంజిరెడ్డి, సైదులు , కొప్పుల నారాయణరెడ్డి, కౌన్సిలర్ గంగరాజు, ఎంపీటీసీ చీకూరిరాజారావు,పీఏసీఎస్ ఛైర్మన్ అన్నెం శౌరిరెడ్డి, నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు , నగేష్ రాథోడ్ , నర్సింహారావు ,షేక్ అలీ భాయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

నేరేడుచర్ల : 9వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

పాలకవీడు : గుడుగుంట్లపాలెం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

మేళ్లచెర్వు, నవంబర్ 25 : బీఆర్ఎస్ గెలుపును కోరుతూ ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంతో పాటు కందిబండ, హేమ్లా తండా, రామాపురం, రేవూరు గ్రామాల్లో బూత్‌ల వారీగా శనివారం ఇంటింటికి ప్రచారం చేశారు. సైదిరెడ్డిని తిరిగి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నమూనా బ్యాలెట్ చూపుతూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి బసవయ్య, బోగాల బాలవెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పాలేటి రామారావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ కోరారు. మండలంలోని గుర్రంబోడు తండాలో ఉద్యమ నాయకుడు బాలాజీనాయక్, మండల అధికార ప్రతినిధి రమావత్ రవీందర్‌నాయక్‌తో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి కృషితో గ్రామాల్లో సీసీలు, డ్రైనేజీలు, గ్రామాల మౌలిక సదుపాయాలను కల్పించారన్నారు. రైతులకు రైతుబంధు, వృద్ధులకు ఆసరా పింఛన్లు, సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్‌దేనని కొనియాడారు. మఠంపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, యాతవాకిళ్ళలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, కోలాహలం కృష్ణంరాజు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో గుర్రంబోడు సర్పంచ్ పార్వతీరామారావు, కృష్ణ తండా సర్పంచ్ రామారావు, గ్రామశాఖ అధ్యక్షులు బూత్ కమిటీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. జై కేసీఆర్.. జై సైదన్న అంటూ నినాదాలు చేస్తూ గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. ప్రస్తుత అభివృద్ధి నిరంతరం కొనసాగాలన్నా.. సంక్షేమ పథకాలు మరిన్ని రావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు కల్మల్‌చెర్వు, కీతవారిగూడెం, పొనుగోడు, గారకుంటతండా, రాయినిగూడెం, మంగాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఏదో ఒకటి ప్రతి ఇంటిని చేరిందని దీంతో అన్ని వర్గాలకు తగిన న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రేమీలావెంకట్‌రెడ్డి, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు జోగు అరవిందరెడ్డి, ఎంపీటీసీ మేళ్లచెర్వు వెంకటరమణ, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు, నాయకులు కీత రామారావు, ముచ్చపోతుల కృష్ణ, బెక్కం విజయ్, కడప పెంటయ్య, మండల యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వర్‌రావు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకవీడు : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి కోరారు. శనివారం ఆయన మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ సమగ్రాభివృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కిష్టిపాటి సత్యనారాయణరెడ్డి, సారెడ్డి సైదిరెడ్డి, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపును కోరుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. మైనార్టీ నాయకుడు షేక్ షఫీ ముస్లింలతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరి కృష్ణ, దొంతిరెడ్డి పద్మ, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మాసనీర్, మంగమ్మ పాల్గొన్నారు.

గరిడేపల్లి : కల్మల్‌చెర్వులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి : ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ పార్వతి, బీఆర్ఎస్ శ్రేణులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్.
Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638